**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.26-03-2026న మధ్యాహ్నం గం.03-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/376- నగరపాలక సంస్థ విజయవాడ, సర్కిల్-II పరిధి నందు గాంధీ నగర్ లో గల డోర్ నెంబర్ 26-13-5 నందు అసెస్మెంట్ నెంబర్ 1073270538 గల ఆస్తి THE GENERAL SECRETARY RAMAKRISHNA MISSION పేరుతో కలదనియు సదరు ఆస్తికి ఆస్తి పన్నుచెల్లింపు నుండి మినహాయింపు కోరుతూ స్వామి శితికంతానంద, రామకృష్ణ మిషన్ సహాయ కార్యదర్శి వినతిపత్రాన్ని సమర్పించియున్నారు మరియు సదరు వినతిపత్రము నందు దేశభక్త సన్యాసి అయిన స్వామి వివేకానంద 1897లో కలకత్తాలో ప్రధాన కార్యాలయంతో రామకృష్ణ మిషన్‌ను స్థాపించారని, మరియు 1965 నుండి రామకృష్ణ సమితిచే నిర్వహించబడుతున్న స్థానిక కేంద్రం 2001లో రామకృష్ణ మిషన్‌కు అనుబంధంగా మారినదనియు మరియు 2002 నుండి సదరు ఆస్తికి ఆస్తి పన్ను నుండి మినహాయింపు పొందుచున్నామని తెలియజేయుచు ప్రస్తుతము సదరు ఆస్తికి ఆస్తి పన్ను మినహాయింపు కొనసాగించవలసిందిగా కోరినారు.

పై విషయముపై, విజయవాడలోని రామకృష్ణ మిషన్‌కు సంబంధించిన భవనానికి ఆస్తి పన్ను నుండి పూర్తి మినహాయింపు మంజూరు చేయడంపై అవసరమైన వివరణ ఇవ్వవలసిందిగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు లేఖ సంఖ్య Rc.A5-120472/2025, E.No.113553, ది.25-01-2020న మున్సిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి లేఖను వ్రాసియున్నారు.

పై లేఖకు సమాధానంగా మున్సిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు తిరిగి ఒక లేఖ సంఖ్య Lr.Roc.No.14035/112026/K2 (12134511/2026), dt.18/03/2026 పంపుచూ సదరు లేఖ నందు, ఆస్తి పన్ను విధింపు మరియు మదింపునకు సంబంధించిన నియమాలపై ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.198, ఎంఎ & యూడీ (జె1) డిపార్ట్‌మెంట్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని, అందులో కొన్ని భవనాలు మరియు భూములకు మాత్రమే ఆస్తి పన్ను నుండి సాధారణ మినహాయింపుల (General Tax Exemption) కొరకు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని, మరియు అమలులో ఉన్న నియమాల ప్రకారం పై విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం తెలియజేసిందని పేర్కొన్నారు.

పై విషయములను అనుసరించి, విజయవాడలోని రామకృష్ణ మిషన్‌కు సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ 1073270538 గల ఆస్తి, యొక్క వినియోగములను పరిశీలించగా, సదరు ఆస్తి నందు దార్మిఖ మరియు సేవా కార్యకలాపములు చేయుచున్నందున సదరు ఆస్తికి హెచ్ఎంసి చట్టం-1955లోని సెక్షన్ 202 (బి) ప్రకారం మరియు G.O.Ms.No.198, dt.24/11/2020 నందు పేరా నెం.14 (1) (i) ప్రకారము ఆస్తి పన్ను నందు సాధారణ పన్ను మినహాయింపు ఇవ్వవచ్చును మరియు సదరు ఆస్తి పన్నుయొక్క సాధారణ పన్ను వివరాలు ఈ క్రింది విధముగా కలవు.

| Components | 2025-2026/2 |
|---|---|
| General Tax | 37,043 |
| Scavenging Tax | 12,348 |
| Drainage Tax | 14,818 |
| Lighting Tax | 7,409 |
| Water Tax | 2,470 |
| Library Cess | 5,927 |
| U/C Penality | 1,990 |
| **Half yearly tax** | **82,005** |
| **Less(-) G.T Exemption on total half year tax** | 37,043 |
| **Tax Payable** | **44,962** |

కావున పై ఉదహరించిన రామకృష్ణ మిషన్‌కు సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ 1073270538 గల ఆస్థికి, హెచ్ఎంసి చట్టం-1955లోని సెక్షన్ 202 (బి) ప్రకారం మరియు G.O.Ms.No.198, dt.24/11/2020 నందు పేరా నెం.14 (1) (i) ననుసరించి ఆస్తి పన్ను నందు ప్రస్తుతము ఉన్న సాధారణ పన్ను రూ.37,043/-లను ది.01/10/2025 నుండి మినహాయింపు ఇచ్చుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.A5-120472/2025)

26/3/26

సెక్రటరీ i/c.,

విజయవాడ నగరపాలక సంస్థ.

26/03/26

26.3.26

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు.
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: __-03-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.26-03-2026 మధ్యాహ్నం గం.03-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
20/4/26
సెక్రటరీ i/c.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

20/04/26

## ది.26-03-2026న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1 / 376 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

20/4/26
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

20/04/26